నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

మంగళవారం 17 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 17, 2023
NIRMAL
పేజీలు : 12
PAGES




మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు(ఫైల్)

## పకడ్బందీగా పత్తి కొనుగోళ్లు

..2లో

- కేంద్రాల్లో బయోమెట్రిక్ యంత్రాలు
- ఐరిష్, ఫేస్ రికగ్నైజేషన్‌కు అవకాశం
- అవగాహన కల్పిస్తున్న అధికారులు

**ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా** త్వరలో పత్తి కొనుగోళ్లు ప్రారంభంకానుండగా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా పంటను సేకరించనున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని మార్కెట్ యార్డుల్లో బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేయనున్నారు. రైతుల వేలిముద్రల ఆధారంగా ఆధార్ ధ్రువీకరణతో సంబంధిత రైతుల వివరాలు తెలుస్తాయి. దీంతో దళారుల దందాకు చెక్ పడడమే కాకుండా అసలైన రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు చేరుతాయి. ఈ విధానంపై అధికారులు గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. రైతులు ఆధార్ వేలి ముద్రలను నిర్ధారించుకోవాలని సూచిస్తున్నారు.

*- ఆదిలాబాద్, అక్టోబర్ 16(నమస్తే తెలంగాణ)*





# హస్తంలో అసమ్మతి

**టికెట్ ఆశించి భంగపడిన నాయకుల కొత్త చిక్కులు**

- పీఎస్ఆర్‌తో కలవలేని స్థితిలో మంచిర్యాల ఆశావహులు
- బెల్లంపల్లిలో ప్రేమ్‌సాగర్‌రావు వర్సెస్ గడ్డం వినోద్
- వేరే పార్టీలోకి మారాలనే ఆలోచనలో పలువురు నాయకులు

-2లో..

**కాంగ్రెస్ పార్టీలో** అసమ్మతి సెగలు రాజుకుంటున్నాయి. తాజాగా 55 మందితో అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించడంతో 'హస్త'వ్యస్తంగా మారుతోంది. టికెట్ ఆశించి భంగపడిన నేతలు తిరుగుబావుటా ఎగురవేస్తున్నారు. ప్రధానంగా మంచిర్యాల, బెల్లంపల్లిలో సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారు. తమకే టికెట్ వస్తోందని ఆశించిన నాయకుల ఆశలు అడియాశలు అయ్యాయి. మంచిర్యాలలో ప్రేంసాగర్‌రావు వర్గానికి, సీనియర్ నాయకులు సహకరించే పరిస్థితి కనిపించడం లేదు. అదేవిధంగా పీఎస్ఆర్, గడ్డం వినోద్‌ల మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటుంది. టికెట్ రాని నేతలు పక్క చూపులు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇతర పార్టీలతో టచ్‌లో ఉంటూ టికెట్ ఆశిస్తున్నారు. సొంత పార్టీ నేతలే తిరుగుబాటు చేస్తుండడంతో ఎన్నికల్లో కష్టాలు తప్పవనే భావన ప్రజల్లో ఏర్పడుతోంది.

*- మంచిర్యాల, అక్టోబర్ 16(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



ఎదులాపురం : బీజేపీ ముఖ్య కార్యకర్త రాపెల్లి హనుమండ్లుతోపాటు బీఆర్ఎస్‌లో చేరిన కాలనీవాసులతో ఎమ్మెల్యే జోగు రామన్న

## కారు.. మన కేసీఆర్..

- ఇదే మా ఎన్నికల నినాదం
- మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే..
- సంక్షేమ పథకాలకు కేరాఫ్ తెలంగాణ
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న
- బీఆర్ఎస్‌లో బీజేపీ నాయకుల చేరిక
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

-8లో..

## చదువులోనే కాదు.. ఆటల్లోనూ మెరికలే..

- క్రీడల్లో ప్రతిభ చూపుతున్న గురుకుల విద్యార్థినులు
- ముగిసిన జోనల్ స్థాయి మీట్ పోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న బాలికలు

IV



సోన్ : విజేతకు బహుమతి అందిస్తున్న ఎంపీడీవో మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సరస్వతి



నేరడిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

## అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి..

- బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి గొడం నగేశ్
- నేరడిగొండలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

-8లో..